# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 2. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 3. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 4. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 5. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 6. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 7. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 8. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 9. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 10. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 11. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 12. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 14. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 16. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 17. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | **ఔనా...!** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 20. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 21. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 22. | **ఐసిసియు** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **వీరవిక్రమార్కుము (అను) బొమ్మలు చెప్పిన కథలు** | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 24. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 25. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 26. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 28. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 31. | **అగ్నిమాల** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 32. | **మృత్యులోయ** *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | **తెలుగు కవుల అపరాధాలు** | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 34. | ఒకే ఒక్క మిథునం *(1/4 డెమిసైజు)(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 600-00 | రు. 500-00 |
| 35. | **కపాల దుర్గం** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 36. | **కథావాహిని - 2012** | 22 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | **కుజుడి కోసం** *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 38. | **అగ్రహారం కథలు** | వేదుల సుభద్ర | . . . | రు. 200-00 | రు. 180-00 |
| 39. | **మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు** | కవన శర్మ | . . . | రు. 70-00 | రు. 60-00 |
| 40. | **హంతకత్రయం** *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 41. | **రామకాండం** *(1/4 డెమి సైజు)* | కవన శర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 42. | **అజ్ఞాత శత్రువు** *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 43. | **తోడు** *(మూడు నవలలు)* | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 44. | **కథావాహిని - 2013** | 23 మంది రచయితలు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 45. | **శత్రుదేవోభవ** | వసుంధర | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 46. | **బీనాదేవీయం** | బీనాదేవి | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | **డిటెక్టివ్ వెంకన్న కథలు** | వసుంధర | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 48. | **డిటెక్టివ్ వెంకన్న పరిశోధనలు** | వసుంధర | . . . | రు. 200-00 | రు. 180-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/- అదనంగా జతచేసి ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of '**VAHINI BOOKS**' payable at 'HYDERABAD'

రచన ఇంటింటిపత్రిక

సంపుటి : 14
సంచిక : 6
సెప్టెంబరు : 2014

262

పేజీలు : 100
వెల :
` 30/-

ముఖచిత్రం :: తెలుగువారందరి గణనాథుడు :: చిత్రకారుడు : అన్వర్

చిరునామా : 1-9-286/2/P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేక రచన : శాస్త్రాలలో నమూనాల నిర్మాణం - సాహిత్యంలో శాస్త్రీయ విమర్శ : కవన శర్మ 7

## కథలు

కథాపీఠం కథ ...
రాచకురుపు వారసత్వం
– జొన్నలగడ్డ మార్కండేయులు 29

తారుమారు
– డి. కామేశ్వరి 43

*మారుతున్న కుటుంబ సంబంధాల కథల పోటీలో...*
*బహుమతి పొందిన కథ...*
మునిమనవడి సంబరం
– జి.యస్. లక్ష్మి 49

కథాపీఠం కథ ... చాందీ
– పి. కృపాకర్ 62

కథాపీఠం కథ ... ఐ లవ్ యూ!
– సిహెచ్. కళ్యాణ చక్రవర్తి 68

నమ్మకం పేరు
– సుధీర్ వంకధార 73

## సీరియల్ రచనలు

మరో పుష్కరమ్
– బి.వి.ఎస్. రామారావు 11

చిలకా ఎగిపో....!
– వసుంధర 76

అమెరి'కాకమ్మ'కబుర్లు
– వంగూరి చిట్టెన్ రాజు 94

## శీర్షికలు

కిరణ్‌ప్రభ కవిత – కరుణాకర్ రేఖాచిత్రం 6–7

పజిలింగ్ పజిల్ – 262
నిర్వహణ : 'విరించి' 8

సాహితీ వైద్యం
– వసుంధర 35

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచికలో కథకులు....**
**వసుంధర : కాకాని చక్రపాణి : భైరవభట్ల విజయాదిత్య తదితరులు**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**'రచన' కార్యాలయం**
**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500
✪ ✪ ✪
*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు భద్రాచలం జిల్లా అంతర్భాగం.
నైజాం భారతదేశంలో విలీనమై ఆంధ్రప్రదేశ్‌గా అవతరించినప్పుడు
భద్రాచలం ప్రాంతాలు ఖమ్మం జిల్లాలో అంతర్భాగంగా మారేయి.
ఈ యేడాది అనేకానేక చారిత్రాత్మక కారణాల దృష్ట్యా
ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా రూపాంతరం
చెందినప్పుడు ఖమ్మం జిల్లాలోని భద్రాచలం మండలంలోని
కొన్ని ప్రాంతాలు పాత పేరుతోనే కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌కూ,
భద్రాచలంతో సహా కొన్ని ప్రాంతాలు కొత్తగా ఏర్పాటు కాబడ్డ తెలంగాణా రాష్ట్రానికీ
భారత రాజ్యాంగం నిర్దేశంచిన విధంగా చట్టబద్ధంగా దక్కేయి.
ఈ పంపిణీ ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలకీ ఎంత మాత్రమూ సమ్మతం కాలేదు.
అసలు భద్రాచలం మా తూ.గో. జిల్లాలో ఉండేది కాబట్టి
ఆ ప్రాతమంతా మాకే దక్కాలి – అంతేకాని కొన్ని ప్రాంతాలైతే మా కక్కరలేదని
పాత పేరుతో కొత్తగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ వారూ,
ఖమ్మం జిల్లాలో అంతర్భాగంగా ఉన్నాయి కాబట్టి ఆ ప్రాంతాలన్నీ మాకే చెంది తీరాలని
తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వమూ మొండికేసి కూచుని చట్టాన్ని ఉల్లఘించి ఉంటే ఏమి జరిగుండేదో....!
కానీ, చివరాఖరికి రెండు రాష్ట్ర ప్రభుత్వాలూ విజ్ఞతతో చట్టాన్ని గౌరవించడం శుభ పరిణామం!

✪ ✪ ✪

ఇదే సూత్రం ఉమ్మడి కుటుంబాలు విడిపోతున్నప్పుడూ పాటించక తప్పదు.
చట్టబద్ధంగా తమకు దక్కినది తీసుకోక తప్పదు.
చట్టబద్ధంగా హక్కు లేనిదాని కోసం వెంపర్లాడడం శుద్ధ అవివేకం!
కాదూ కూడదని హఠం వేసుకుని కూచుంటే
'చేసుకున్నంత వారికి చేసుకున్నంత...' అన్న నానుడి నిజంకాక తప్పదు!

**262**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!



# సీరియల్ నవల

*(గత సంచిక తరువాయి)*

వాతావరణం చల్లబడింది. పక్షులు గూటికి చేరుతున్నాయి. గానుగ చెట్టంతా పక్షుల రొద.

వరలక్ష్మికి స్పృహ వచ్చి మెల్లిగా లేచింది. చుట్టూ ఎవరూ లేరు. యాంత్రికంగా లుంగచుట్టిపారేసిన చీరనందుకుంది. మార్తాండం ఎక్కడేనా పొంచివున్నాడేమో అని ఇటూ అటూ చూసింది. భయంభయంగా చీర కట్టుకుంది. రవిక సరిచేసుకుంది.

గడ్డిమేట వారే కూర్చుని మోకాళ్ల మీద తల ఆనించి రోదించసాగింది.

లారీబాడీలో వున్న పాపారావుకి కాస్త మత్తు దిగింది. లారీ బయటకు తలెత్తి చూస్తే వరలక్ష్మి కేబిన్‌లో లేనందున, "ఎవడురా మా అమ్మగార్ని ఎత్తుకుపోయింది?" అని కేక పెడతాడు తడబడుతున్న స్వరంతో.

వరలక్ష్మి ఉలిక్కిపడి లారీకేసి చూసింది. అంత దుఃఖంలోనూ ఆమెకో అనుమానం వేసింది. ఈ పాపారావుగాడు జరిగిందంతా చూసేవుంటాడు. వీడు వూరంతా చాటింపు వేస్తాడు. ఆ రాక్షసుడు మార్తాండం ఎంతకైనా తెగిస్తాడు. నా బ్రతుకంతా కుక్కలు కెలికిన విస్తరైపోతుంది అని భయపడింది.

పాపారావుకి నిషా ఒక కెరటంలా వచ్చి అర్థరహితమైన సణుగుళ్లు మొదలెడతాడు.

వరలక్ష్మికి దిక్కుతోచడం లేదు. జరిగిన ఘోరం క్షణక్షణానికీ గుర్తుకురాసాగింది.

'నా కాపురం నరకమయమైపోతుంది. చావే నాకు శరణ్యం. ఎలా చావడం?... ఎలా చావడం?'

దూరంగా ఎవరో వస్తున్నారు. అలికిడి వినపడింది. అటు చూసింది. కరీము, మరో అతనూ టైరుని దొర్లించుకుంటూ వస్తున్నారు.

తను అక్కడే కూర్చుని ఆ వస్తున్నవాళ్లకేసి చూసింది. తన మనస్సు మొద్దుబారిపోయింది. ఆలోచించడం కూడా

# పాత 'రచన'లు పొందే విధానం

**చా**లాకాలంగా కొత్తగా చేరుతున్న చందాదారులైతేనేమి, పాత పాఠకులైతేనేమి, పాత సంచికల కొరకు తరచుగా రాస్తున్నారు. ఇలా పాత సంచికలు అవసరమైన రచనాభిమానుల సౌకర్యార్థం మా దగ్గిర స్టాకు ఉన్నంతవరకూ చక్కగా బైండ్స్‌గా తయారు చేయించడం జరిగింది. ఆ వివరాలు :

| బైండ్ నెం | | సంచికలు | వెల | బరువు | పోస్టేజి | రిజిస్ట్రేషన్ |
|---|---|---|---|---|---|---|
| 12. | జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక '99 | 5 | రు. 90/- | 750గ్రా | రు.23/- | రు. 17/- |
| 20. | జనవరి '05 - డిసెంబర్ '05 | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 21. | జనవరి '06 - డిసెంబర్ '06 | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 22. | జనవరి '07 - డిసెంబర్ '07 | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 23. | జనవరి '08 - డిసెంబర్ '08 (విడి సంచికలు) | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 24. | మార్చి '09 - డిసెంబర్ '09 (విడి సంచికలు) | 10 | రు. 250/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 25. | జనవరి '10 - డిసెంబర్ '10 (విడి సంచికలు) | 12 | రు. 300/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 26. | జనవరి '11 - డిసెంబర్ '11 (విడి సంచికలు) | 12 | రు. 300/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 27. | జనవరి '12 - డిసెంబర్ '12 (విడి సంచికలు) | 12 | రు. 300/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 27. | జనవరి '13 - డిసెంబర్ '13 (విడి సంచికలు) | 12 | రు. 305/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |

పాతసంచికల బైండ్స్ ధరని అందులో ఉన్న సంచికలను బట్టి నిర్ణయించడం జరిగింది. ఇటీవల కాలంలో పోస్టలు రేట్లు అనూహ్యంగా పెరిగిన కారణంగా, బైండ్స్ ధరకు పోస్టలు చార్జీలు కలిపి పంపాల్సి ఉంటుంది. మూడు బైండ్స్/సెట్స్‌కి తక్కువ కాకుండా తెప్పించుకునే వారికి రిజిస్ట్రేన్ ఖర్చులు 'రచన' భరిస్తుంది.

పాత సంచికలు కావలిసిన వారు ఆ బైండ్స్ ఖరీదును మనిఆర్డరు/మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ **(Drawn in favour of 'M/s.RACHANA' payable at 'HYDERABAD')** ద్వారా పంపితే తిరుగు టపాలో రిజిష్టర్ పోస్టు ద్వారా పంపగలము.

ఈ అవకాశం కొద్దిగా ఉన్న స్టాకు అయిపోయేటంతవరకు మాత్రమేనని గమనించగలరు.

మానేసింది.

పాపారావుకి మళ్లీ తెలివి వచ్చింది. మెల్లిగా లేచి కూర్చున్నాడు. చల్లగాలికి కాస్త నిషా చల్లారింది. టైరుతో వస్తున్న కరీము కనబడ్డాడు. ఏదో సణుగుకుంటూ మెల్లిగా లేచి లారీ దిగి తూలుతూ పడిపోతాడు.

కరీము లారీ కేబిన్ ఖాళీగా ఉండడం చూసి వరలక్ష్మి ఎటుపోయిందా? అని చుట్టూ చూశాడు. వరలక్ష్మి గడ్డిమేట వారే కూర్చుని వుండడం గమనించాడు. ఆమె దగ్గరకు వెళ్లి, "అయిపోతుంది మేమ్‌సాబ్! అరగంటలో బిగించే స్తాను. గాజులూరులో పంచరు వెయ్యడం ఆలీసమయింది" అని చెప్పి తన పనిలో పడ్డాడు.

పాపారావు కరీముని చూసి తూలుతూ అక్కడికి వస్తాడు.

"బేవకూఫ్ చల్ చల్ చల్ ఇక్కడికొస్తే చంపేస్తా" అని ఒక తోపు తోశాడు.

పాపారావు దుబ్బుల్లో పడిపోతాడు.

టైరు బిగించడం పూర్తయి వరలక్ష్మి దగ్గరకు వచ్చి, "అమ్మగారూ మీకు బాగ వడదెబ్బ కొట్టినట్టుంది. కేబిన్‌లో కూర్చోండి. బండి నడిస్తే చల్లగా వుంటుందిలెండి. ఆలీసం అయిపోతుంది" అంటాడు కరీము.

వరలక్ష్మి యాంత్రికంగా లేచింది.

'వెళ్లేది పవిత్రమైన గోదావరి తల్లి దగ్గరకు. ఆ తల్లే నాకోదారి చూపిస్తుంది' అని మనస్సులో అనుకుంటూ లారీ దాకా నడిచింది.

పాపారావు మళ్లీ లేచి, "రేయ్ కరీము అమ్మగారికి కాపలా ..." అని ఏదో చెప్పబోతే మళ్లీ అతన్ని తుప్పల్లోకి తోసేస్తాడు కరీము.

ఈసారి మరింత దూరంగా పడతాడు పాపారావు.

వరలక్ష్మి ముభావంగా లారీ కాబిన్‌లో కూర్చుంది.

కరీము లారీ పోనిచ్చాడు.

పాపారావు వెళ్తున్న లారీచూసి, "ఒరేయ్ అమ్మగారికి నన్ను కాపలా పెట్టారు. నన్ను తోసేసి పోతున్నావు. సూడు అయ్యగారితో సెప్పి నీ సెవడా లెక్కతీయిస్తా" అంటూ ఊగి పోయి మళ్లీ పుంతవారే పడిపోతాడు.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*




# శాస్త్రాలలో నమూనాల నిర్మాణం - సాహిత్యంలో శాస్త్రీయ విమర్శ

మనం సాహిత్య విమర్శ విషయంలో శాస్త్రీయత గురించి వింటూ ఉంటాం. 14 లేక 18 రకాల శాస్త్రాలున్నట్టు తెలిసిన పండితులు అంటూ ఉంటారు. ఇవన్నీ ఒకలాంటివేనా? ఇవి కొన్నింటి ఒకేలా ఉన్న భిన్న ధోరణులు కలిగి ఉంటాయా? అన్న సందేహం సాధారణులకు కలుగుతుంది. శాస్త్రాలన్నింటికి జ్ఞానార్జనే లక్ష్యం.

అయితే జ్ఞానార్జన ఏ విధంగా కలుగుతుంది? ఆర్జించిన జ్ఞానం ఎప్పుడు ఆమోద యోగ్యమౌతుంది అనే అతి ముఖ్యమైన ప్రశ్నలు వేసుకున్నప్పుడు మనకి ఒకొక్క శాస్త్రం యొక్క మూలతత్వం అర్థం అవుతుంది.

ఈ వ్యాసంలో తర్కశాస్త్రం, గణిత శాస్త్రం, విజ్ఞానశాస్త్రం (సైన్సు), సామాజిక శాస్త్రాల గురించిన చర్చ క్లుప్తంగా చేసి, ఆ పైన సాహిత్యంలో శాస్త్రీయ విమర్శ గురించి నా అభిప్రాయాలు వివరిస్తాను. శాస్త్రం అన్న మాటకి treatise, book of rules అనే ఇంగ్లీషు మాటలు అంత అర్థవంతమైనవి కావు. అల్లాగే సైన్సుకి విజ్ఞాన (విశిష్టమైన జ్ఞానము గురించిన) శాస్త్రం అనటం కూడా సరైన భావం కలిగించదు.

ఈ వ్యాసంలో సైన్సులో జ్ఞానార్జన, ఎల్లా జరుగుతుంది? అది ఎప్పుడు ఆమోదయోగ్యం అవుతుందన్న ప్రశ్నకి క్లుప్తంగా సమాధానం ఇవ్వబోతున్నాను. నా దృష్టిలో సోషల్ సైన్సెస్ అనే మాటకంటే సోషల్ శాస్త్రాస్ అనే మాట విజ్ఞాన శాస్త్రం అనే మాట కంటే సైన్సు అనే మాట వాడటంవలన గందరగోళాన్ని నివారించగలుగుతాం. ఎందుకంటే ఏ శాస్త్రానికి లేని ప్రత్యేకత సైన్సుకుంది. అది ప్రయోగాత్మకత. నియంత్రించిన లేక పూర్వ నిర్ధారిత పరిస్థితుల్లో ప్రయోగాలు పెక్కుమంది పెక్కుచోట్ల చేసి నిర్ధారించిన ఫలితాలనే సైన్సు స్వీకరిస్తుంది. ఊహాజనితమైన నమూనాల నిర్మాణంలో అది ఇతర శాస్త్రాలను పోలి ఉన్నా సైన్సుకి ప్రయోగమే గీటురాయి.

ఇప్పుడు క్లుప్తంగా తర్కగణిత శాస్త్రాల గురించి సైన్సు గురించి సామాజిక శాస్త్రాల గురించి వివరిస్తాను.

### 1. తర్కశాస్త్రం

మనకి జ్ఞానం అమోదయోగ్యమైన విధానంలో కలిగింది అనే చెప్పేదాన్ని ప్రమాణం అంటాం. హైందవ తర్కశాస్త్రంలో 8 ప్రమాణాలున్నాయి. వీటిని అన్నం భట్టు తన తర్క సంగ్రహం తర్కదీపిక అనే గ్రంథాలలో వివరించాడు. కందుల నాగభూషణం తన వ్యాసంలో వీటి గురించి కొంత వివరంగా తిరిగి చెప్పాడు (1).

చూపు, వినికిడి, వాసన, స్పర్శ, రుచి, ల ద్వారా అంటే పంచేంద్రియాల ద్వారా జ్ఞానాన్ని సంపాదించే విధానాన్ని ప్రత్యక్ష ప్రమాణం అంటారు. ఇందులో పరిశీలకుడు, పరిశీలన వేరు అనే భావం ఇమిడి ఉంది.

రెండో ముఖ్యమైన ప్రమాణం అనుమానం (inference). ఒక హేతువు నుంచి సాధ్యాన్ని నిర్ధారించే పద్ధతిలో జ్ఞానాన్ని ఆర్జించే విధానం ఇది. తర్కశాస్త్ర బద్ధంగా జరిగితే ఆ జ్ఞానం ఆమోదయోగ్యం అవుతుంది. ఇక్కడ మనం గుర్తుంచుకోవాల్సిన విషయం జ్ఞానార్జనకి మనం ఏ విధానం అనుసరించినా, ప్రత్యేకమైన అర్థాలతో వాడే పదజాలం (Jargon, పరిభాష) ఉంటుంది. ప్రత్యేకమైన అర్థంలో వాడే,

కేవన శర్మ

(తర్కం, శాస్త్రం, సైన్సు మొదలైన) పదాలను అపార్థం కలిగించేలా వాడటం లేక అపార్థం చేసుకోవటం సర్వ సాధారణం.

(సైన్సులో ఎక్కువగా వాడే గణిత తర్క శాస్త్రాలని సైన్సుగా భ్రమించటం, ఇందువలననే జరుగుతూ ఉంటుంది అనుమానం అనే మాటను తర్కశాస్త్ర సంద ర్భంలో వాడినప్పుడు సందేహంగా అపార్థం చేసుకోవడం జరుగుతుంది) కనుక అనుభావన అనే మాట కొందరు వాడ్తారు.

వాడిన పదానికి పాఠకుడి భావనకి సమన్వయం కుదరాలంటే, పాఠకుడికి ఆలోచన, మననం, వివేచనా అవసరమౌతాయి. భర్తృహరి అటువంటి వర్గానికి చెందని వారి గురించి ఆబోధోపహతులు అని నిస్పృహ పడ్డాడు.

కొన్ని ఆమోదయోగ్యమైన 'న్యాయ సూత్రాల'నను సరించి చర్చించి, ఫలితాన్ని (నిగమనాన్ని) నిర్ధాకరించే ఆమోదయోగ్యమైన పద్ధతిని అనుమాన ప్రమాణం అంటాం.

మూడో ప్రమాణం అర్థాపత్తి. అందిన సమాచారాన్ని విశ్లేషించి పొంతన లేని విషయాలను ఒక ఉచితమైన ఊహ ద్వారా సమన్వయం చేస్తే ఆ సమన్వయం మనకి కొత్త జ్ఞానాన్ని కలిగిస్తుంది. ఈ విధానాన్ని అర్థాపత్తి అంటాం.

వెలుతురు కణరూపంలో ఉంటోందన్న సమాచారాన్ని, తరంగ రూపంలో ఉంటోందన్న సమాచారాన్ని, వెలుతురు వెలువడే చోటే చేరే చోట కరీ రూపంలోను, ప్రయాణం చేసేటప్పుడు తరంగ రూపంలోను ఉంటుందని సైంటిస్టులు సమన్వయం చేయటం ఈ ప్రమాణానికి ఉదాహరణ. అయితే ప్రయోగాల ద్వారా ఈ విషయాన్ని సైన్సులో ఋజువు చేసారు.

ఓపిక, జ్ఞానం సరైన ఆధార జ్ఞానం ఉన్న వారెవరైనా ఈ ప్రయోగాలను చేసి చూడవచ్చు. ప్రయోగం చేసి ఋజువు చేస్తే సైన్సవుతుంది. ఊహ చేసి వదిలివేస్తే తర్కం అవుతుంది!

చివరగా ఋషులు లేక గురువులు లేక పెద్దలు తమ అసాధారణ స్ఫురణ శక్తితో సత్యాన్ని గ్రహించి చెప్తారు. అటువటి వారి ద్వారా జ్ఞానార్జన జరిగితే దానిని యోగ దృష్టి ప్రమాణం అంటారు. న్యూటన్ గురుత్వాకర్షణ సిద్ధాంతం, ఐన్‌స్టీన్ వక్రప్రదేశం (curved space) సిద్ధాంతం, జెనెటిక్స్‌లోని, జంట హెలిక్సుల నమూనా ఇటువంటి యోగ దృష్టి వలన సిద్ధించినవే అని కొందరు అనవచ్చు అయితే సైన్సులో ఈ సిద్ధాంతాలు, నమూనాలు, ఇచ్చే ఫలితాల్లో మనం పరీక్షించగలిగినవి ఉంటే పరీక్షించి తీరాలి. పరికరాలు లేకపోతే, అవి అమిరేదాకా ఆగి తీరాలి! అక్కడే సైన్సు మొండితనం బయటపడ్తుంది.

ఈ మొండి తనం మిగిలిన శాస్త్రాలకి లేదని చెప్పవచ్చును.

## 2. గణిత శాస్త్రం

గణిత శాస్త్రంలో నిరూపించడం అవసరం లేని స్వయం స్పష్టసత్యాలను (axioms) స్వీకృతాలుగా గ్రహించి వాని నుంచి సహేతుకములైన ఫలితాలను సంపాదించటం జరుగుతుంది. ఈ స్వీకృతాలు వీలైనంత తక్కువగా పరస్పర విరోధం లేకుండా సహజంగా ఉండాలని యూక్లిడ్ గ్రహిం చాడు. అయితే అతను నిర్మించిన జ్యామితిలో స్పష్టీకరించ కుండా వాడిన స్వీకృత్యాన్ని 22 శతాబ్దాల అనంతరం పోల్చుకున్నారు (2).

కొన్ని నిబంధనలకు లోబడి ఉండే గణిత శాస్త్రంలోని ప్రతి ప్రశ్నకు జవాబును ఔననో, కాదనో అసందిగ్ధంగా చెప్పేటట్లు స్వయం విరోధం లేని తర్కవిధానాన్ని తయారు చేయటానికి వీలు లేదని గోడెల్ నిరూపించాడు (1). అల్లా చెప్పగలిగిన తర్క విధానాన్ని ఎవరైనా తయారు చేస్తే అది లోపభూయిష్టంగా ఉంటుందని కూడా గోడెలో చెప్పాడు.

ప్రత్యేక సందర్భాలు – కొన్ని సందర్భాలలో సర్వాన్ని ఒకే మూసలో పోయలేము. అటువంటి పరిస్థితుల్లో ఇమడని వాటిని విడిగా పరిశీలించి నిర్ధారించుకోవాలి. ఉదాహరణకి సృష్టికర్త సర్వమూ సృష్టించాడని అంటే, సృష్టికి పూర్వం సృష్టికర్త ఉన్నట్టా లేనట్టా అన్న ప్రశ్న వస్తుంది.

ప్రతీదీ సర్వమూ అని చెప్పే కొన్ని తర్క సందర్భాలలోను, అసంఖ్యాకమైన మూలకాలు గల సమితుల(sets)ను గురించి చర్చ చేసే కొన్ని సందర్భాలలోను, ఇదీ అదీగాని 'మధ్య'ని కలుపుకునే (included middle rule) అవర్జిత




మధ్యమ తర్కం అవసరం అవుతుంది. కొన్ని సందర్భాలలో కొంత అవుతూ మిగతా అంతా కాని మసకతర్కం అవసరం అవుతుంది. అంటే కొత్త నమూనాలు అవసరమవుతాయి.

## 3. సైన్సు

జ్ఞానార్జనికి సైన్సు ఒక విలక్షణమైన పద్ధతిని అవలంబిస్తుంది. ఈ పద్ధతిని కందుల సీతారామ శాస్త్రి (3) కవన శర్మ (4)లు వివరించారు. సైన్సు ఈ విశ్వాన్ని నడిపే సూత్రాలను గుర్తించటానికి ప్రయత్నిస్తుంది. అరిస్టాటిల్ ఊహించినట్లుగా కేవలం తర్కంతో సృష్టి రహస్యాలను తెలుసుకోలేము. గణిత సమీకరణాలతో భౌతిక సూత్రాలను వివరించగలం గాని తెలుసుకోలేము.

సైన్సుకి పునాది పంచేంద్రియాల ద్వారా, ఉపకరణాల (tools) ద్వారా సంపాదించే జ్ఞానమే. ప్రత్యక్ష ప్రయోగాల ద్వారా ప్రకృతిని తరిచి అనుభవాలని (data) సంపాదించి, సేకరించిన అనుభవాలను జాగ్రత్తగా పరిశీలించి, అసంబద్ధమైన వాటిని, లోపభూయిష్టమైన వాటిని, తొలగించి, అందులోని క్రమబద్ధమైన రీతులను (regular patterns)ని సైంటిస్టులు గుర్తిస్తారు. ఇది మొదటి మెట్టు.

ఈ క్రమబద్ధమైన రీతులు అందించే అనుభావనము (అనుమానం అనే మాట అపార్థాలకి దారి తీస్తుందేమోనని దానిని అనుభావనము అనే మాటగా మార్చటం జరిగింది) లేక inference, లేక నిగూఢమైన అర్థాన్ని తెలుసుకొని అనుభవోత్పన్న సూత్రాలను తయారు చేయటం రెండో మెట్టు. ఈ సూత్రాలని వివరించే ప్రకృతి న్యాయాన్ని పోల్చుకొని ప్రకృతి ప్రవర్తనకి ఒక నమూనాను ప్రతిపాదించటం లేక సిద్ధాంతీకరించటం మూడో మెట్టు.

రెండో మెట్టులో తర్కశాస్త్రం, మూడో మెట్టులో గణిత శాస్త్రం ప్రముఖ పాత్రలని పోషిస్తాయి. 'ఫలానా' మూల కారణం వలన 'ఇలాంటి' సంఘటనలు జరుగుతాయనే సిద్ధాంతీకరణ జరుగుతుంది మూడో మెట్టులో.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020

## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**విడి ప్రతి వెల : రు. 30/- :: US $ 7**

స్వదేశీ చందా వివరాలు :

24 సంచికలకు :: రు. 700 మాత్రమే!
(రు. 20 ఆదా!)

36 సంచికలకు :: రు. 1050 మాత్రమే!
(రు. 30 ఆదా!)

48 సంచికలకు :: రు. 1400 మాత్రమే!
(రు. 40 ఆదా!)

60 సంచికలకు :: రు. 1750 మాత్రమే!
(రు. 50 ఆదా!)

100 సంచికలకు :: రు. 2800 మాత్రమే!
(రు. 200 ఆదా!)

జీవిత చందా : రు. 7000 మాత్రమే!

విదేశీ చందా వివరాలు : (మార్పులేదు)

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను
(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు : ..............................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా : ..............................................................................

..............................................................................

..............................................................................

..............................................................................

ఫోన్ నెం. : పిన్ [ | | | | | ]

Sub. Code No. [ | | | ]

Amount ` ..............................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ` **50/-** (for amounts upto ` 1000/-) and ` **.65/-** (for amounts above ` 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

000

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర, విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500

Your e-mail ID : ..............................................................



## మారిన బ్యాంకు చెక్కులు

**అ**న్ని బ్యాంకులవారూ **సి.టి.యస్.** చెక్కులను మాత్రమే అంగీకరిస్తున్నారు.

అయినా ఇంకా కొంతమంది రచనాభిమానులు చందాకాలపరిమితి పొడిగించే సందర్భంలోనూ, ఇతర సందర్భాలలోనూ మామూలు చెక్కులనే పంపిస్తున్నారు. వాటిని బ్యాంకువారు త్రిప్పి పంపడమే గాకుండా రు. 56/- అపరాధ రుసుము క్రింద వసూలు చేస్తున్నారు. దయచేసి రచనాభిమానులందరూ **సి.టి.యస్.** చెక్కులను మాత్రమే పంపుతూ సహకరించవలసిందిగా మనవి.

– సంపాదకుడు

# ADVANCE BOOKING OPENED

**భారతీయ చలనచిత్ర చరిత్రలో తొలిసారిగా ఒక చిత్ర నిర్మాణం గురించి రచయిత, దర్శకుడు చేసిన 'హోమ్‌వర్క్' విశ్వరూపాన్నీ, నిర్మాణ కార్యక్రమాల్నీ సమగ్రంగా ప్రతిబింబించిన విశిష్ట గ్రంథరాజం!!**




సైజు : 1/4 డెమీ
పేజీలు : 472
(48 పేజీలలో ఆర్ట్ పేపర్ మీద వర్ణచిత్రాలు)

వెల :
₹ 800/- :: $100
మాత్రమే!

## మచ్చుకి కొన్ని ప్రత్యేకతలూ - లాభాలూ!

❖ రచయిత ముందు రాసిన స్క్రిప్ట్ సినిమా చిత్రీకరణ పూర్తయే సరికి మార్పులు చేర్పులు చేసుకోవడం సహజం. అసలు సిసలు స్క్రిప్ట్ చదివి ఆనందించే అవకాశం!

❖ భారత చలనచిత్ర రంగంలో సత్యజిత్ రే తర్వాత సినిమా చిత్రీకరణ కోసం సమగ్ర వివరాలతో సచిత్రంగా 'స్టోరీబోర్డ్'ను స్వహస్తాలతో తయారుచేసుకోవడం ఒకే ఒక్క బాపుగారికే స్వంతం! దాదాపు 300 పేజీల 'స్టోరీబోర్డ్' సొంతం చేసుకునే అదృష్టం!

❖ స్పెషల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ లాంటి మాటలను వినడమే! ఇప్పుడు వాటిని రూపొందించడానికి దర్శకుని కృషి గురించి తెలియజెప్పే వివరాలు తెలుసుకునే సౌలభ్యం!

❖ హనుమంతుడు ఆకాశంలో ఎగరడాన్ని ఎలా చిత్రీకరిస్తారు? కుశ లవులు చెట్టు ఊడలు పట్టుకుని అడవిలో ఎలా ఊగుతారు? సీతారాముల అయోధ్యా నగర ప్రవేశాన్ని ఎలా చిత్రీకరిస్తారు? - ఇలాంటి ఎన్నో సందేహాలకి 'అస్త్రోపదేశం - స్టోరీబోర్డ్', వర్ణచిత్రాలు సమాధానాలు చెప్తాయి!

❖ రచయిత తొలిగా రాసిన పాటలు సినిమాలో చాలా సందర్భాల్లో పూర్తిగా ఉండవు. 'పూర్తి' పాటల సాహిత్యం చదువుకునే భాగ్యం!

❖ కొన్ని సన్నివేశాలు చిత్రీకరణ జరుపుకున్నా అవి నిడివిలాంటి అనేకానేక కారణాలవల్ల విడుదలయిన చిత్రంలో కనబడవు. అవన్నీ దర్శించే గొప్ప అవకాశం!

❖ సినిమా సెట్ట్ కోసం, గ్రాఫిక్స్ కోసం చిత్రకారుడు శ్రీ సురేష్ రూపొందించిన చిత్రాలు, శిల్పరూపాలు మరో ఆకర్షణ!

❖ యుద్ధ సన్నివేశాల చిత్రీకరణకు దర్శకుని ఊహాకల్పన ; యానిమేషన్, గ్రాఫిక్స్ వారికి ఇచ్చిన సూచనలు, సలహాలు, సవరణలు ఏమిటున్నవి తెలుసుకోగలగడం!

❖ షూటింగ్ సన్నివేశాల రంగుల చిత్రాలు ఎన్నో! చిత్రంలో కనిపించని నటీనటుల హావభావాల అపురూప వర్ణచిత్రాలు!

❖ శ్రీరామ పాత్రధారి బాలకృష్ణగారి విభిన్న నవరస హావభావాల వర్ణచిత్రాలు మరీ ప్రత్యేకం!

❖ అపురూప దృశ్యకావ్యం 'శ్రీరామరాజ్యం' చిత్ర నిర్మాణ రథసారథి శ్రీ యలమంచిలి సాయిబాబుగారి నిర్మాణతకు దర్పణం!

❖ బాపు రమణల సినీ విశ్వరూపానికి ప్రతిబింబం!

చిత్ర రచయిత శ్రీ ముళ్ళపూడి వెంకటరమణగారి ప్రథమ వర్ధంతి, 'శ్రీరామరాజ్యం' శతదినోత్సవం ఫిబ్రవరి 24, 2012న కావడం కాకతాళీయం! అదే రోజున 'శ్రీరామరాజ్యం = స్క్రిప్ట్ - స్టోరీబోర్డ్' గ్రంథం విడుదలయింది.

ప్రతి అభిమాని స్వంతం చేసుకోవాల్సిన అపురూప గ్రంథం ఇది!
ఈ గ్రంథం స్వంతంచేసుకోదలచుకున్నవారు
అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవాల్సిందే! తప్పదు!

**ముఖ్యగమనిక :**

తొలి విడత ప్రింటయిన కాపీలు అయిపోయినవి.
మలి విడత ప్రింట్ అవుతున్న కాపీలు
కావల్సిన వారి కోసమే ఈ ప్రకటన!

*ఇది వాహిని బుక్ ట్రస్ట్ వారి 101వ ప్రచురణ!*

కాపీ ఒక్కంటికి రు.800/- చొప్పున ఎమ్.ఓ/మల్టీసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి, రిజిష్టరు పోస్టులో పంపడం జరుగుతుంది.
V.P.P. పద్ధతి లేదు.
Cheque / DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'

వాహిని బుక్ ట్రస్ట్

Ph : 040 - 2707 1500
e mail : rachanavahini@gmail.com
*Mailing Address:*
***VAHINI BOOK TRUST***
***1-9-286/2/P, Vidyanagar***
***Hyderabad - 500 044***